# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రిక ప్రకటన** **ది. 18.02.2017**

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు గవర్నర్ పేట, కృష్ణలంక, మాచవరం, పటమట, పెనమలూరు, భవానిపురం, గన్నవరం, ఉంగుటూరు మరియు వుయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లలో మరియు గవర్నమెంట్ I.T.I. కాలేజీ, విజయవాడ పరీక్ష కేంద్రాలలో I.T.I. పరీక్షలు ది. 18.02.2017 నుండి 01.03.2017 వరకు జరుగుతాయి.

ఈ పరీక్ష నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి. గౌతమ్ సవాంగ్, ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో వ్రాత పరీక్షలు జరగబోవు కేంద్రాల వద్ద ది. 18.02.2017 నుండి 01.03.2017 వరకు “144 (2) Cr.P.C. సెక్షన్” అమలుకు ఉత్తర్వులు జారి చేయడం జరిగింది.

“144 (2) Cr.P.C. సెక్షన్” అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రం వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి ఆయుధాలు, రాళ్ళూ పట్టుకుని తిరగరాదు.

****